క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో చేరిక



ఎమ్మెల్యే సమక్షంలో చేరుతున్న నాయకులు

నకిరేకల్ : మండలంలోని మర్రూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుంచి 100మంది మంగళవారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో షేక్ సయ్యద్, బరి శెట్టి నగేష్, కారే భద్రయ్య, నర్సింగ్ యాదయ్య, గంగుల శ్రీను, భాస్కర్ పోగుల నాగర్జున ,నకిరేకంటి గోవర్ధన్, పుట్ట విజయ్ తదితరులు ఉన్నారు .

రుణమాఫీ చేయాలని వినతి

నకిరేకల్ : ఏకకాలంలో రూ. లక్ష రుణమాఫీ చేయాలని కోరుతూ అఖిల భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రసాద్‌నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్, ఆసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవిలు మాట్లాడుతూ ఐకేపీ కేంద్రాలను ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, బి.నర్సింహ, జాని, సూరారపు ఉదయ్, బొంగరాల నర్సింహ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

చండూరు : మండలంలోని గుండ్రపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం కొనసాగింది. 5వ రోజు మంగళవారం ఇంటింటి సర్వే చేయడంతో పాటుగా గ్రామంలో చెత్తను తీసివేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు డాక్టర్ బి నర్సింహా, ప్రోగ్రాం అధికారి ఐ శ్రీనివాస్, అధ్యాపకులు బాల సైదులు, మహేశ్, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ మండల అధ్యక్షుడిగా ప్రభుదాస్



నియామకపత్రం అందుకుంటున్న ప్రభుదాస్

చండూరు : బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) చండూరు మండల అధ్యక్షుడిగా దోనిపాముల గ్రామానికి చెందిన నేరెళ్ల ప్రభుదాస్‌ను నియమిస్తూ ఆ పార్టీ జిల్లా నాయకులు ఆందోజు శంకరాచారి, ఊదరి నర్సింహ, మునుగోడు అధ్యక్షుడు నాగేంద్రబాబు నియామకపత్రం అందజేశారు. అదేవిధంగా మున్సిపల్ అధ్యక్షుడిగా మాణిక్యాన్ని నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నెపాక శంకర్, రమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

చండూరు : అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎకరానికి రూ.20వేలను నష్టపరిహారంగా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ్య గౌడ్, సీపీఎం మండల కమిటీ సభ్యుడు చిట్టిమల్ల లింగయ్య పాల్గొన్నారు.

దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

చిట్యాల : ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో మంగళవారం ఆరె కుల సంఘం గ్రామ అధ్యక్షుడు మురాల లింగస్వామి ఆధ్వర్యంలో ఆ కుల సంఘం ప్రతినిధులు నిరసన తెలిపారు. శివాజీపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆ సంఘం నాయకులు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగంపల్లి శ్యాంసుందర్, జిల్లా గౌరవాధ్యక్షుడు సిందే అంజనేయులు, గ్రామ ప్రధానకార్యదర్శి నాగంపల్లి కిషోర్, ప్రచార కార్యదర్శులు మురాల తిరుమలేష్, లడే శ్రీనివాస్, గోపాయ్య, శ్రీను పాల్గొన్నారు.

కంపెనీ పనులు నిలిపివేయాలి

చండూరు : గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని ఆ కంపెనీ యాజమాన్యానికి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభకార్‌రెడ్డి ఆదేశించారని మండల బీఆర్‌ఎస్ కన్వీనర్ ఇడెం కై లాసం తెలిపారు. ఫార్మా కంపెనీ వ్యతిరేక కమిటీ నాయకులు చౌటుప్పల్‌లో ఎమ్మెల్యేను కలిసిన సందర్భంగా ఆయన కంపెనీ పనులు చేపట్టకుండా గతంలో ఐటీ మంత్రి కేటీఆర్ కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసిన ఘటనలు గుర్తు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కమిటీ నాయకులు ఇడెం కైలాసం, వెల్మకన్నె సర్పంచ్ చల్లమల్ల వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ మారయ్య, మల్లేశం, కిశోర్, సత్తయ్య, మల్లేశం, కంపదుర్గయ్య, అంజయ్య ఉన్నారు.

ఫిట్‌నెస్‌కు ఓపెన్ జిమ్

- చిట్యాల రైల్వే స్టేషన్ రోడ్డులో ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణవాసులు
- రన్నింగ్ ట్రాక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు



ఓపెన్ జిమ్‌లో వ్యాయామం చేస్తున్న యువకులు



ఓపెన్ జిమ్‌లో ఏర్పాటుచేసిన పరికరాలు

చిట్యాల : కోవిడ్ వ్యాప్తి నేపథ్యంలో వయస్సుతో సంబంధం లేకుండా ఇటీవల ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యంపై దృష్టి సారిస్తున్నారు. దీనిలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు వాకింగ్,తో పాటు సైక్లింగ్, రన్నింగ్ వంటి వ్యాయామాలు చేస్తున్నారు. అయినప్పటికీ వీరికి సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఇటీవల వార్డుల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటుచేశారు. దీంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వార్డు కౌన్సిలర్ చొరవతో..

పట్టణంలోని సర్వీస్ రోడ్డులపై వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్డుల మీద ప్రజలు వాకింగ్స్, రన్నింగ్, వ్యాయామాలు చేస్తున్నారు. దీంతో ఆరో వార్డు కౌన్సిలర్ పందిరి గీతా రమేశ్ ప్రత్యేక చొరవతో రాజ్యసభ సభ్యుడు కేశవరావు సహకారంతో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు నిధులను సమకూర్చుకున్నారు. అలా సుమారుగా రూ.4లక్షల నిధులతో రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారిలో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారు. పది రకాలు పరికరాలను ఓపెన్ జిమ్‌లో ఏర్పాటు చేశారు. దీంతో ఎన్నో ఏళ్ళుగా ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలకు ఓపెన్ జిమ్ ఏర్పాటుతో కొంత వరకు సమస్య తీరనట్లయింది.

రన్నింగ్ ట్రాక్, మరో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు..

పట్టణంలోని ఏడో వార్డులో ఓపెన్ జిమ్, వేణుగోపాల స్వామి వెంచర్‌లో రన్నింగ్ , వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి పేర్కొన్నారు. అంతేగాకుండా సాయిబృందావనం కాలనీలో రాజ్యసభ సభ్యుడు కేశవరావు నిధులతో మరో ఓపెన్ జిమ్‌ను ఆరో వార్డు కౌన్సిలర్ పందిరి గీత రమేశ్‌కు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు చేశారు. ఈ రెండు ఓపెన్ జిమ్‌లతో పాటు, రన్నింగ్, వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులు సైతం త్వరలోనే ప్రారంభం కానున్నాయి. దీంతో పట్టణ ప్రజలకు వ్యాయామం, రన్నింగ్, వాకింగ్ చేసేందుకు సౌకర్యాలు సమకూరనున్నాయి.

సద్వినియోగం చేసుకోవాలి



ఎన్నో ఏళ్లుగా వాకింగ్ చేసేందుకు, వ్యాయామం చేసేందుకు పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వీరి సమస్యలను తీర్చేందుకుగాను ఎంపీ నిధులతో రైల్వే స్టేషన్ సమీపంలో ఓపెన్ జీమ్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించాం. త్వరలో సాయి బృందావనం కాలనీలో సైతం ఓపెన్ జిమ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. అంతేగాకుండా పట్టణంలో రన్నింగ్, వాకింగ్ ట్రాక్ ఓపెన్ జిమ్ ఏర్పాటుకు మున్సిపల్ అధికారులు ప్రతిపాదనలు చేశారు.

– పందిరి గీతా రమేష్. 6వ వార్డు కౌన్సిలర్, చిట్యాల

ఉపయోగకరంగా ఉంది



రైల్వేస్టేషన్‌కు వెళ్లే రోడ్డు సమీపంలో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారు. పది రకాల వ్యాయామ పరికరాలతో ఉన్న ఈ జిమ్ ఎంతో ఉపయోగకరంగా ఉంది. పెద్దలతో పాటు పిల్లలు సైతం సద్వినియోగం చేసుకుంటాం.

– నేలపట్ల సంతోష్, రైల్వేస్టేషన్ కాలనీ, చిట్యాల

వెలవెలబోయిన సర్వసభ్య సమావేశం



సభ్యుల గైర్హాజరుతో వెలవెలబోతున్న సమావేశం

కేతేపల్లి: మండల పరిషత్‌కార్యాలంలో ఎంపీపీ పేరు మాళ్ల శేఖర అధ్యక్షతన నిర్వహించిన కేతేపల్లి మండల సర్వసభ్య సమావేశం మంగళవారం వెల వెల బోయింది. అదే రోజు మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఉండటంతో ఆ పార్టీకి చెందిన మండల ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరుకాలేదు. మండలంలోని 16మంది సర్పంచ్‌లకు గాను కేవలం ఉప్పలవహాడ్ సర్పంచ్ గుర్రం శశికళ, 11మంది ఎంపీటీసీ సభ్యులకు గాను ఐదుగురు మాత్రమే హాజరయ్యారు. వీరిలో ముగ్గురు ఎంపీటీసీలు సమావేశం ప్రారంభమైన అరగంటలోపే బైటకు వెళ్లిపోయారు. సమావేశంలో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చే వారు కరువయ్యారు. వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి నామమాత్రంగా సమావేశాన్ని పూర్తి చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ శేఖర్ మాట్లాడుతూ వేసవి కాలంగా గ్రామాలలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో కేతేపల్లి పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు అవ్వారి శౌరయ్య, ఎంపీడీఓ రమేష్ దీన్‌దయాల్, తహసీల్దారు మధుసూదన్ రెడ్డి, మండల వైద్యాధికారి అర్చన, పశు వైద్యాధికారి నవజీవన్, ఏవో బి.పురుషోత్తం, ట్రాన్స్‌కో ఏఈ గాబ్రియేల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లిలో మంగళవారం నిర్వహించిన వడ్రంగి పారిశ్రామిక సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో ఆ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం గౌరవాధ్యక్షుడిగా మండలోజు శ్రీనువాసచారి, అధ్యక్షుడిగా అనుముల లక్ష్మయ్యాచారి, ఉపాధ్యక్షులుగా అనుముల నర్సింహాచారి, కంచర్ల నారాయణచారి, ప్రధానకార్యదర్శిగా అనుముల రాజుచారి, కోశాధికారిగా మండలోజు బ్రహ్మాచారి, సంజయ్యచారి, సహాయ కార్యదర్శిగా వెల్లంకి విజయ్‌కుమార్, మహిళ సంఘం సహాయ కార్యదర్శిగా అనుమల అనసూయ, యువజన విభాగం కార్యదర్శిగా వెల్లంకి ప్రేమ్‌కుమార్ చారిలు ఎన్నికయ్యారు.

10న కలెక్టరేట్ ఎదుట ధర్నా



సమావేశంలో మాట్లాడుతున్న కాంతయ్య

నల్లగొండ టౌన్ : రాష్ట్రంలోని పేదలకు ఇళ్ల, ఇంటి స్థలాలు, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 10న జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటి స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.6లక్షలు చెల్లించాలన్నారు. పేదలకు పంచాల్సిన భూములను రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు వందలాది ఎకరాలను ఇస్తున్నారన్నారు. దళితబంధు పథకం ద్వారా పేదలందరికీ భూమిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కలకొండ కాంతయ్య, కార్యదర్శి బొల్గూరి నర్సింహా, సీహెచ్ ఊషయ్య, వేముల బుచ్చయ్య, వెంగళయ్య, రామకోటి, బొలుగూరి లింగయ్య పాల్గొన్నారు.

ఆస్తి పన్ను చెల్లించి రాయితీ పొందాలి

నల్లగొండ టూటౌన్ : పట్టణ ప్రజలు ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించి 5శాతం రాయితీ పొందాలని మున్సిపల్ కమిషనర్ కేవీ రమణాచారి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023–24 సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను మొత్తం ఈనెల 30లోగా చెల్లించిన వారికి పన్నులో 5శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమ్మేళనాలు కాదు.. సమస్యలు పరిష్కరించాలి

శాలిగౌరారం : రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి సమ్మేళనాలు కాదూ ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్ అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఆ పార్టీ ముఖ్యనాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి, నాయకులు సిలివేరు జానయ్య, వెంకన్న, నర్సింహ్మా, లింగయ్య, శంకర్, నాగరాజు, జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

లీకేజీల మయంగా బీఆర్‌ఎస్ పాలన

నల్లగొండ రూరల్ : బీఆర్‌ఎస్ పాలన లిక్కర్ స్కాం, లీకేజీల మయంగా మారిందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బోగరి అనిల్ అన్నారు. మంగళవారం నల్లగొండ మండలంలోని శక్తి కేంద్ర సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగ పోటీ పరీక్షల, పదో తరగతి ప్రశ్నపత్రాల లీకేజీలకు మంత్రులు కేటీఆర్, సబితాఇంద్రారెడ్డిలు బాధ్యత వహించి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్ 1 పేపరు లీకేజీ వ్యవహారాన్ని ఈడీకి అప్పగించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రుక్మాగౌడ్, కె. వెంకటేశ్, ప్రమోద్ , నాగరాజు, విష్ణు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

యువతకు, విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి

నల్లగొండ టూటౌన్ : రాష్ట్రానికి వస్తున్న నరేంద్ర మోదీ నిరుద్యోగ యువత, విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్ అన్నారు. మంగళవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణకు రావాల్సిన ఐటీఐఆర్, ట్రిబుల్ ఐటీ, ఐఐఎం, ఐఐటీ, మెడికల్ కళాశాలలు ఇవ్వకుండా యువతను, విద్యార్థులను కేంద్రం మోసం చేసిందన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్వీ నాయకులు సురేశ్‌రెడ్డి, శ్రీకాంత్, క్రాంతియాదవ్, రమేష్‌నాయక్, శంకర్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఏఓకు వినతి



ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న దుబ్బాక నర్సింహారెడ్డి, పున్న కైలాస్ నేత

నల్లగొండ : జిల్లాలో వరికోతలు ప్రారంభమై 20రోజులు గడుస్తుందని, వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుబ్బాక నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఏఓ మోతీలాల్‌కు వినతిపత్రం అందజేశారు. కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు మిల్లర్లు, దళారులను ఆశ్రయించి మోసపోతున్నారన్నారు. ఆలస్యంగా కేంద్రాలు ఏర్పాటు చేస్తే అప్పటికే రైతులు ధాన్యం అమ్ముకొని నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. వెంటనే కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కల్లాల్లో ధాన్యం రాశులు పోసుకొని ఉన్నారని అకాల వర్షాలకు రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని వెంటనే కొనుగోలు చేయాలని తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర నాయకుడు పున్న కైలాస్‌నేత , నాయకులు జిల్లపల్లి పరమేశ్, బొంత వెంకటయ్య, సుభాష్‌యాదవ్, శంకర్, సరస్వతి, నాంపల్లి భాగ్య, నాంపల్లి నర్సింహా పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



మునుగోడు : బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మునుగోడు : ఇటీవల ఈదురుగాలులతో కురిసని వర్షానికి మునుగోడులో మూడు ఇంటి రేకులు లేచిపోయి నష్టపోయిన బాధితులకు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రూ.30వేలను పంపగా ఆ నగదును ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, ఇతర నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు, ఈదురు గాలులతో నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దర్శనం వేణుకుమార్, నాయకులు బూడిద లింగయ్య యాదవ్, భాస్కర్, సాగర్ల లింగస్వామి, బీసం విజయ్, ఎండీ అన్వర్, పందుల శ్రీను, దుబ్బ జల్లయ్య, ఉడుత సైదులు తదితరులు పాల్గొన్నారు.

చండూరు : ఈదురు గాలులతో కూడిన భారీ వర్షానికి సోమవారం సాయంత్రం చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడీపేట రాజీవ్ కాలనీకి చెందిన చేనేత కార్మికుడు తిరందాసు వెంకటేశం ఇంటి పైకప్పు రేకులు ఎగిరిపోవడంతో ఇంట్లోని మగ్గం, ఇతర సామగ్రి వర్షానికి తడిసి భారీ నష్టం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పాల్వాయి స్రవంతి తన వంతు తక్షణ సాయంగా రూ.10వేల బాధిత కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు అందజేశారు. అలాగే బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ఎత్తపు మధుసూదన్ రావు తన వంతు తక్షణ సాయంగా రూ.5వేలను బాధిత కుటుంబానికి స్థానిక నాయకులు కోమటి వీరేశం, రవిరాల నగేశ్, తిరందాసు ఆంజనేయులు, గంజి యాదగిరిలు అందించారు.

మృతుల కుటుంబాలకు..

కనగల్ : మండల కేంద్రానికి చెందిన ఇటీవల అనారోగ్య సమస్యతో మృతుల కుటుంబాలకు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, స్థానిక సర్పంచ్ నర్సింగ్ సునీతకృష్ణయ్య గౌడ్‌లు ఒక్కో కుటుంబానికి రూ.20వేల చొప్పున మంగళవారం అందజేశారు. పగిడిర్రి వెంకన్న ఐదు రోజుల కిందట గుండెపోటుతో మరణించగా పందుల ఏడుకొండలు, వెలుగు గోవర్ధన్, రాయల గోపాల్‌లు అనారోగ్యంతో మృతిచెందారు. కుటుంబ సభ్యులను పరామర్శించి నగదు అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భాస్కర్, ప్రసాద్, నలబోలు సైదిరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జగతయ్య, ఏటేల్లి కృష్ణయ్య, రాయల శ్రవణ్, పెద్దగోని శంకరయ్య, మట్టపల్లి సైదులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి సమస్య రావొద్దు

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నల్లగొండ రూరల్ : వేసవిలో ప్రజలకు తాగునీటి తిప్పలు లేకుండా గ్రామ పంచాయతీలు తగిన చర్యలు తీసుకోవాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందుతుందన్నారు. ఒక్కసారి నల్లా కనెక్షన్లు ఇచ్చిన తర్వాత గ్రామ పంచాయతీదే బాధ్యత అని తెలిపారు. ఇంకా ఎక్కడైనా భగీరథ పనులు పూర్తికాకపోతే యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బంది లేకుండా పాత ధాన్యం కొనుగోలు కేంద్రాలను తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు. విద్యుత్ ఎఈ పనితీరు మార్చుకోవాలని, అన్ని గ్రామాల సర్పంచ్‌లు ఏఈ తమకొద్దు అనిచెబుతున్నారన్నారు. చిన సూరారంలో మొదటి విడతలో ఇచ్చిన గొర్రెలు 12మృతిచెందాయని, వాటికి ఇన్సురెన్స్ ఉన్నానేటికీ డబ్బులు రాకపోగా మళ్లీ తిరిగి గొర్రెలు ఇవ్వలేదని సర్పంచ్ నర్సింహ ఎమ్మెల్యే చెప్పగా తక్షణమే పరిష్కరించాలని డాక్టర్ సందీప్‌రెడ్డిని ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ సుమన్, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, పీఏసీఎస్ చైర్మన్ నాగరత్న రాజు, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, సీడీపీఓ నిర్మల, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ సందీప్‌రెడ్డి, ఉద్యావన అధికారి అనంతరెడ్డి, ఏపీఓ స్ఫూర్తిరెడ్డి, మాధవరెడ్డి, సుమన్ రామన్ పాల్గొన్నారు.

కష్టపడి చదివి ఉద్యోగం సాధించాలి



నగదు అందజేస్తున్న జెడ్పీ సీఈఓ

నల్లగొండ టౌన్ : పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు కష్టపడి చదివి ఉద్యోగం సాధించాలని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎంవీఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఎంఏ అర్థశాస్త్రంలో కోచింగ్ తీసుకుంటున్న వారణాసి కౌసల్య కుటుంబంలో ఒకరు అనారోగ్యానికి గురికావడంతో ఎకనామిక్స్ ఫోరం సమకూర్చిన ఆర్థిక సాయం చెక్కును ఆయన అందజేసి మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పోటీ పరీక్షల కోసం కోచింగ్ ఇవ్వడం అభినందనీయమన్నారు. కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని అభ్యర్థులకు సూచించారు. ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ అక్కెనపల్లి మీనయ్య, సభ్యులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి పి.నర్సిరెడ్డి, సుల్తానా, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

విగ్రహాల ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి



జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద సిబ్బందికి సూచనలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్

నల్లగొండ టూటౌన్ : బాబూ జగ్జీవన్‌రావు, తెలంగాణ తల్లి విగ్రహాల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కేవీ రమణాచారి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎన్జీ కళాశాల వద్ద జగ్జీవన్‌రామ్, తెలంగాణ తల్లి విగ్రహాలను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విగ్రహాలను విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదే విధంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఫౌంటేన్ ప్రారంభించడానికి అవసరమైన నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. విగ్రహాల సమీపంలో ఉన్న మట్టి కుప్పలు, రాళ్ల వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏసీపీ నాగిరెడ్డి, డీఈలు అశోక్, వెంకన్న, నరసింహారెడ్డి, ఏఈ దిలీప్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మూర్తుజాఅలీ, శంకర్, కౌన్సిలర్ ఖయ్యూం బేగ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జగ్జీవన్‌రామ్, తెలంగాణ తల్లి విగ్రహాల ఆవిష్కరణ

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలో రహదారుల విస్తరణ, సుందరీకరణ పనుల్లో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసిన బాబూ జగ్జీవన్‌రామ్, తెలంగాణ తల్లి విగ్రహాలను బుధవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆవిష్కరించనున్నారు. పట్టణంలోని ఎన్జీ కళాశాల జంక్షన్ వద్ద బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం సర్వాంగ హంగులతో తీర్చిదిద్దారు. అదే విధంగా కళాశాల ప్రహరీ పక్కనే తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేశారు. గతంలో కూడా ఈ విగ్రహాలు ఇదే ప్రాంతాల్లో ఉన్న విషయం తెలిసిందే. అదే విధంగా భాస్కర్ టాకీస్ వద్ద అంబేద్కర్ విగ్రహం పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ నెల 14లోగా అన్ని పూర్తి చేసి అంబేద్కర్ జయంతికి విగ్రహ ఆవిష్కరణ చేయనున్నారు. బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న సుభాష్ చంద్రబోస్ విగ్రహం పనులు దాదాపు పూర్తి కావొస్తున్నాయి.

దెబ్బతిన్న పంటల పరిశీలన



లక్కినేనిగూడెంలో దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న ఏఓ మల్లేశం

చండూరు : చండూరు మండలం పరిధిలోని లక్కినేనిగూడెం గ్రామంలో అకాల వర్షానికి దెబ్బతిన్న వరి చేలను మండల వ్యవసాయాధికారి పి. మల్లేశ్ క్షేత్ర సందర్శన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరి చేలు ప్రస్తుతం పాలు పోసుకునే దశ నుంచి గింజ గట్టి పడే దశలో ఉందని .. ప్రస్తుతం అకస్మాత్తుగా కురిసినటువంటి వర్షాలకు మెడ విరుపు తెగులు, కాండం కుళ్లు తెగులు ఉధృతి పెరిగే ఆస్కారం ఉందని దీనికి రైతులు మడులలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని, కింద పడినటువంటి వరిపైరును పైకి లేపి కట్టలుగా కట్టాలని తెలిపారు. తెగులు కొద్దిగా గమనించినట్లయితే టెబూ కోనజోల్, ట్రిఫ్లాక్సిస్ట్రోబిన్ 70–80గ్రాములు ఎకరానికి పిచికారీ చేసుకుంటే మెడ విరుపు తెగులు అరికట్టవచ్చని ఆయన తెలిపారు. పంట నష్టం నిబంధనల మేరకు ఉన్నట్లయితే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా సమాచారం సేకరించిపై అధికారులకు నివేదిస్తామని తెలిపారు. రైతులు ఎవరూ అధైర్యపడొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి కోఆర్డినేటర్ ఓ. సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బిక్షం పాల్గొన్నారు.

ఆస్తి, పంట నష్టంపై రెవెన్యూ అధికారుల సర్వే

మండలం వ్యాప్తంగా సోమవారం ఈదురు గాలులు–వడగండ్ల వర్షానికి నష్టపోయిన పంటల వివరాలు, కూలిన ఇళ్ల వివరాలను తెలుసుకునేందుకు అధికారులు నిమగ్నమయ్యారు. పుల్లాంల, అంగడీపేట, కస్తాల, ఉడతలపల్లి , చండూరులో ధ్వంసమైన ఇళ్లను రెవెన్యూ అధికారులు పరిశీలించి వివరాలను సేకరించారు. విద్యుత్ స్తంభాలు నేలకు వరగడం మూలంగా విద్యుత్‌కు అంతరాయం కలిగింది. దీంతో విద్యుత్ సిబ్బంది సకాలంలో స్పందించి విద్యుత్ పునరుద్దరణ చేశారు. అనేక గ్రామాల్లో రోడ్డుకు అడ్డంగా చెట్లు కూలడంపై ఆయా గ్రామ పంచాయతీ సిబ్బంది తీసి వేశారు.

అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి



నాగరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్ఐ విజయ్‌కుమార్

కట్టంగూర్ : అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కట్టంగూర్ ఎస్ఐ డి. విజయ్‌కుమార్ అన్నారు. ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన మండలంలోని అయిటిపాముల పరిధిలోని రసూల్‌గూడెంకు చెందిన కానిస్టేబుల్ చౌగోని నాగరాజు 8వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయిటిపాముల గ్రామంలో ఏర్పాటు చేసిన నాగరాజు విగ్రహానికి ఎస్ఐ, మృతుడి కుటుంబ సభ్యులు, నాయకులు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ నాగరాజు, మంజుల, శ్రీమన్నారాయణ తదితరులు ఉన్నారు.

చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ

నకిరేకల్ : వేసవికాలంలో ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు నకిరేకల్ పట్టణంలో రోడ్డు వెంట చిరు వ్యాపారులు బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగధర్‌రావు దంపతులు రూ.2లక్షలు విలువ చేసే 100 గొడుగులను అందజేశారు. పట్టణంలో వారు కాలినడకన పర్యటిస్తూ రోడ్డు వెంట చిరు వ్యాపారం చేసుకుంటున్న వారిని ఆప్యాయంగా పలకరిస్తూ వారికి అందజేశారు. ప్రతిరోజూ ఎండలో రోడ్డు వెంట కష్టపడి కుటుంబాలను పోషిస్తున్న చిరువ్యాపారులకు గొడుగులను అందజేయడం తమకు సంతృప్తినిచ్చిందని తెలిపారు. గొడుగులు అందజేసినందుకు వారికి చిరు వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సమస్యలు పరిష్కారం

నకిరేకల్ : కేంద్ర, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయని టీపీసీసీ నేత దైద రవీందర్ అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా మంగళవారం నకిరేకల్ మండలం పాలెంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే పథకాలను వివరించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేంత వరకు పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పున్నయ్య, నాగరాజు, శేఖర్, లింగయ్య, సైదుతు, నరేష్, సాయి, గణేష్, దానేల్, ఆజాద్ పాల్గొన్నారు.